సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ తెలంగాణ సంపద

సభలో ప్రసంగిస్తున్న మంత్రి గంగుల కమలాకర్, వేదికపై మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం, సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి బుర్రా వెంకటేశం తదితరులు

- అధికారికంగా నిర్వహించిన జయంత్యుత్సవంలో మంత్రులు గంగుల కమలాకర్, శ్రీనివాస్‌గౌడ్, తలసాని

హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 18, ప్రభాతవార్త : సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఏ ఒక్క కులానికి చెందినవాడు కాదని, బడుగు బలహీన వెనుక బడిన జాతుల అభ్యున్నతి కోసం అహర్నిశలు పోరాడిన మహోన్నత నాయకుడని, ఆయన కేవలం గౌడకులానికే కాదు యావత్ తెలంగాణ ఆస్తి, సంపదని, పాపన్న స్ఫూర్తిగా ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనను అందిస్తున్నారని వెనుకబడిన తరగతుల సంక్షేమ, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. రాష్ట్ర బిసి సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సర్దార్ పాపన్న 372వ జయంతి వేడుకలను గురువారం రవీంద్రభారతిలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సభాధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, సభ్యులు ఉపేంద్ర, కిషోర్‌గౌడ్, సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి బుర్రా వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కమలాకర్ మాట్లాడుతూ పాపన్నగౌడ్ సాహసమే ఊపిరిగా, ధైర్యమే ఆయుధంగా బడుగు బలహీన బహుజనుల్ని చైతన్యవంతం చేసిన మహావీరుడని స్మరించుకున్నారు. గత పాలకులు ఎన్ని దరఖాస్తులిచ్చి దండంపెట్టినా ఏఒక్కరూ పట్టించుకోలేదని, ముఖ్యమంత్రి కెసిఆర్ పాపన్న స్ఫూర్తితో సుపరిపాలన అందిస్తున్నారని గుర్తు చేశారు. నగరంలో వేలకోట్ల విలువైన 85 ఎకరాల భూమిని బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఆత్మగౌరవంగా బతకాలన్న సదుద్దేశంతో ఆయా కుల సంఘాలకు ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశారన్నారు. గౌడసంఘాలన్నీ ఏకమై వారికి కేటాయించిన 5ఎకరాలు, 5కోట్ల నిధులతో ఆత్మగౌరవ భవానాన్ని నిర్మించుకోవాలని సూచించారు.

మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షోపన్యాసంలో బహు జనుల ఆశాజ్యోతి, సంపూర్ణ ప్రతీక సర్దార్ పాపన్నగౌడ్ అని, సర్వాయి అనే పేరు తన సైన్యాధ్యక్షుడై అమరుడైన రజకుని పేరును కలుపుకొని పోరాడిన సమైక్య పోరాటయోధుడని కొనియాడారు. 33 కోటలు జయించడమే కాకుండా గోల్కొండ కోటతోపాటు మొగలులు ఆక్రమించిన కాకతీయుల కోటను కైవసం చేసుకున్నాడని, అన్ని బిసి కులాలను ఐక్యంచేసి రాజ్యాధికారం అందించారని గుర్తుచేశారు. సర్వాయి పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహిద్దామని ముఖ్యమంత్రి కెసిఆర్‌ను అడగ్గానే అంగీకరించారని, పాపన్న 372వ జయంతిని మొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గర్వకారణంగా ఉందన్నారు.

మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ మాట్లాడుతూ ఏడుదశాబ్దాలు బడుగు బలహీనవర్గాల చరిత్రను గత ప్రభుత్వాలు, నాయకులు చెరిపివేసే ప్రయత్నాలు చేశారని ధ్వజమెత్తారు. పాపన్న నాటి ప్రభుత్వాలు బలవంతంగా శిస్తులు వసూలు చేస్తుంటే తిరగబడి బడుగు బలహీన బహుజనవర్గాల్ని ఏకంచేసి రాజ్యాధికారం సాధించారన్నారు. త్యాగనిరతికి, సాహసానికి నిదర్శనం, మారుపేరైన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆత్మీయ ఆత్మగౌరవ సమ్మేళనానికి దిక్సూచి అని వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు.

చివరిగా పలువురు గౌడ, బిసి సంఘాల నాయకులు మాట్లాడుతూ పాపన్న విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై పెట్టాలని, జనగామ జిల్లాకు పాపన్న జిల్లాగా నామకరణ చేయాలని, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు సర్దార్ పాపన్న పేరును పెట్టాలని, ప్రతీ జిల్లాలో, ప్రధాన కూడళ్లలో పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, ఏర్పాటు చేసుకొనేందుకు సదుపాయాలు కల్పించాలని కోరారు. అంతేకాక ఆయన జీవితచరిత్ర పాఠ్యాంశంగా రాష్ట్ర, సిబిఎస్‌ఈ సిలబస్‌లలో చేర్చాలని డిమాండ్ చేశారు.

తడిగుడ్డతో గొంతుకోసే రకం కెసిఆర్

ఆయన కుటుంబాన్ని తరిమికొడతాం

ప్రజాసంగ్రామ యాత్రలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ: తడిగుడ్డతో గొంతుకోసే రకం కేసీఆర్ అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపి బండి సంజయ్ విమర్శించారు. బీజేపీ పార్టీ పిలుపుమేరకు ప్రజా సంగ్రామ యాత్రలో రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి బండి సంజయ్ పాదయాత్ర జనగామ జిల్లాకు గురువారం సాయంత్రం చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక బీజేపీ నాయకులు డప్పుచప్పుళ్లు మధ్య,బాణాసంచా పేలుస్తూ,మహిళలు మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. అనంతరం జనగామ చౌరస్తాలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో బండి సంజయ్ మాట్లాడుతూ బీజేపీ ప్రజాసంగ్రామ యాత్రతో టీఆర్ఎస్ పీఠాలు కదిలిపోతున్నాయని, టీఆర్ఎస్ పాలనను బొందపెడదామని, కేసీఆర్ కుటుంబాన్ని తరిమికొడదామని ప్రజలు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తడిగుడ్డతో గొంతుకోసే రకం కేసీఆర్ హైదరాబాద్‌లో బలప్రదర్శనకు సిద్ధమా అని సవాల్ విసిరారు. పాదయాత్రను అడ్డుకునే టీఆర్ఎస్ ఎమ్మెల్యే నియోజకవర్గాల్లో గల్లీ గల్లీ తిరుగుతామన్నారు. కేసీఆర్‌ను దించేందుకు ఇదే చివరి ఉద్యమం కావాలన్నారు. బెస్ట్ పర్సన్ ఆఫ్ ఇండియా నరేంద్రమోడీ అని, వేస్ట్‌ఫెలో ఆఫ్ ఇండియా కేసీఆర్ అని విమర్శించారు.

శశిధర్‌రెడ్డి ఓపికమంతుడు

మనస్తాపంతో ఉన్నారు.. రేవంత్‌రెడ్డి సర్దుకుపోవాలి: సీనియర్ నేత రేణుకాచౌదరి

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: కాంగ్రెస్ సీనియర్ నేత మర్రిశశిధర్‌రెడ్డి ఓపికగా ఉండే వ్యక్తి అని ఆ పార్టీ మరో సీనియర్ నేత రేణుకా చౌదరి అన్నారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు. శశిధర్‌రెడ్డికి ఏదో మనసుకు బాధ అనిపించి మాట్లాడి ఉంటారన్నారు. సమస్యలు సర్దుకుంటాయన్నారు. టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డే సర్దుకుపోవాలన్నారు. అన్ని పార్టీల్లో మనస్పర్థలు ఉంటాయన్నారు. త్వరలోనే పరిస్థితి చక్క బడుతుందన్నారు. కాంగ్రెస్‌లో పరిణామాలు సహజమని, కొత్తేం కాదన్నారు. బిజెపిలో కూడా చాలా సమస్యలు, నేతల మధ్య విభేదాలు ఉన్నాయన్నారు. మాజీ మంత్రి, నితిన్ గడ్కారి లాంటి వాళ్లనే బిజెపి పక్కన పెట్టిందన్నారు. పార్టీలో సీనియర్‌లను అమానించే శక్తి మాన్ ఎవరూ లేరన్నారు. ఎవరైనా అవమానిస్తే దుమారం ఎలా లేపాలో మాకు తెలుసునన్నారు. ఖమ్మంలో తనను ఎదురించే మొనగాడు ఎవరూ లేదన్నారు. కోమ టిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బయటకు వెళ్లడం బాధకరం అన్నారు. మునుగోడులో కాంగ్రెస్ గెలుపు ఖాయం అన్నారు. తెలంగాణలోనూ కాంగ్రెసన పార్టీ అధికారలోకి వస్తుందన్నారు.

సీనియర్లు, జూనియర్ల మధ్య గ్యాప్ ఉంది

కలిసి మాట్లాడుకుందాం రండి

మాణికంఠాగూర్, రేవంత్ తీరును వ్యతిరేకిస్తూ అధిష్ఠానానికి ఏలేటి మహేశ్వర్‌రెడ్డి లేఖ

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: రాష్ట్ర పార్టీలో సీనియర్లు, జూనియర్ల మధ్య గ్యాప్ ఉందని కలిసి మాట్లాడుకుందాం రావాలని ఎఐసిసి కార్యక్రమల అమలు కమిటీ కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. ఏ మైనా సమస్యలు ఉంటే చర్చించుకుందామని పిలిచినట్లు సమాచారం. ఈ విష యంలో మహేశ్వర్‌రెడ్డి స్పందిస్తూ జగ్గారెడ్డి, వెంకటరెడ్డిలతో సమస్యలు ముగిసాయని, ప్రస్తుతం మర్రి శశిదర్‌రెడ్డితో కలిసి మంతనాలు చేస్తున్నా మ న్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణికం ఠాగూర్, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తీరును వ్యతిరేకిస్తూ లేఖ రాసినట్లు తెలిసింది. దీనిపై స్పందించిన మహేశ్వర్‌రెడ్డి ఏఐసిసి కార్యక్రమల అమలు కమిటీ చైర్మన్‌గా తన పని తాను చేస్తున్నానని, రెగ్యులర్‌గా ఢిల్లీకి పంపుతానని, బుధవారం పంపాల్సిన నివేదిక గురువారం పంపానే తప్ప ఫిర్యాదు కాదన్నారు.

విమానాశ్రయంలో 435 గ్రా. బంగారం పట్టివేత

పట్టుబడిన బంగారం

శంషాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో గురువారం కస్టమ్స్ అధికారులు 23లక్షల రూపాయల విలువైన బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. గురువారం షార్జా నుండి వచ్చిన ఓ ప్రయాణికుడు అక్రమంగా బంగారాన్ని రవాణా చేస్తున్నట్టు అనుమానించిన కస్టమ్స్ అధికారులు అతని లగేజిని తనిఖీ చేయగా అందులో 435 గ్రాముల బంగారం లభించింది.ఎలక్ట్రికల్ పరికరంలో బంగారాన్ని దాచి అక్రమంగా తరలిస్తుండగా పసిగట్టి పట్టుకున్నారు.స్వాధీనం చేసుకున్న బంగారం విలువ 23లక్షల 14వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. బంగారాన్ని స్వాధీనం చేసుకొని నిందితున్ని అదుపులోకి తీసుకున్నారు.

ఏడేళ్లలో 240 కోట్ల మొక్కలు నాటాం

- పల్లె ప్రకృతి వనాల పేరిట 12,751 గ్రామాల్లో నర్సరీలు
- నెక్లెస్‌రోడ్‌లో గ్రాండ్ నర్సరీ మేళా ప్రారంభోత్సవంలో మంత్రి హరీశ్‌రావు

నెక్లెస్‌రోడ్‌లో గ్రాండ్ నర్సరీ మేళాను ప్రారంభించిన తర్వాత మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: పిల్లలకు మనమేమిచ్చినా ఇవ్వకపోయినా ..మంచి వాతావరణం ఆరోగ్యాన్ని ఇవ్వాలని ఆర్థిక, వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు పిలుపు నిచ్చారు. ఆనందంగా ఉండాలంటే మంచి ప్రకృతి కావాలని, తల్లిదండ్రులు పిల్లల ప్రతి పుట్టినరోజుల మొక్కను నాటి సమాజానికి కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. పెరుగు తున్న కాలుష్యాన్ని తగ్గించి, మంచి వాతావరణం భవిష్యత్ తరాలకు అందించడం ప్రతిపౌరుని బాధ్యత అని అన్నారు. ఈమేరకు గురువారం హైదరాబాద్ నెక్లెస్‌రోడ్‌లో 12వగ్రాండ్ నర్సరీ మేళా పేరుతో నిర్వహించిన ఆల్ ఇండియా హార్టికల్చర్, అగ్రికల్చర్ షోను మంత్రి హరీష్‌రావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొక్కల పెంపకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని పెద్దఎత్తున శ్రీకారం చుట్టిందన్నారు. భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని మొక్కల పెంపకం ఉద్యమంగా చేపట్టారని తెలిపారు. గత ఏడుఏళ్లుగా 240కోట్ల మొక్కలు నాటామని, ఈఏడాది మరో 20కోట్ల మొక్కలను నాటబోతున్నామని తెలిపారు. రాష్ట్ర విస్తీర్ణంలో 24శాతంఉన్న పచ్చదనాన్ని సర్కారు చేపట్టిన హరితహారంతో 7.6శాతం గ్రీన్ కవర్ పెరిగి 31.6శాతానికి చేరిందని ఇటీవల కేంద్ర అటవీశాఖ లెక్కలు తేల్చాయన్నారు. రాష్ట్రంలో 12,751 గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాల పేరిట నర్సరీలు ఏర్పాటు చేసిన ఒకేఒక రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. అడవులు పునరుజ్జీవం చేశారని ఈనెల 21న భారత వజ్రోత్సవాల్లో భాగంగా పెద్దఎత్తున ఫ్రీడం పార్కులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 85శాతం మొక్కలు బతికేలా చర్యలు తీసుకుంటున్నామని, గ్రీన్‌టాక్స్ పెట్టి ప్రత్యేకంగా ప్రకృతి వనాల పెంపకానికి తోడ్పాటు అందిస్తున్నామన్నారు.

ఆలోచించి మాట్లాడండి

శశిధర్‌రెడ్డి వ్యాఖ్యలపై అద్దంకి దయాకర్ స్పందన

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీలో నేతల మధ్య ముసులం కొనసాగు తూనే ఉంది. బుధవారం సీనియర్ నేత మర్రి శశిధర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీకి చెందిన మరో నేత అద్దంకి దయాకర్ స్పందించారు. గురువారం అద్దంకి దయాకర్ మీడి యాతో మాట్లాడారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణికంఠాగూర్, పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై మాట్లాడే సమయంలో కాంగ్రెస్ పార్టీ గౌరవం తగ్గేలా మాట్లాడటం సరికాదన్నారు. మేము చేసిన కామెంట్స్ పెద్దదిగా చేయకుండా సద్దుమణిగే విధంగా ఉంటే బాగుండేదన్నారు.

గాంధీ సినిమా ప్రదర్శనపై ఇతర రాష్ట్రాల ఆసక్తి

సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ అరవిందకుమార్ వెల్లడి

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 18: స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో పాఠశాల విద్యార్థులకు ప్రదర్శిస్తున్న గాంధీ సినిమా ప్రదర్శనపై దేశంలోని పలు రాష్ట్రాల ఉన్నతాధికారులు ఆసక్తి చూపి ఆ ప్రదర్శన విధానంపై తెలుసుకుంటున్నారు. రాష్ట్ర ముఖమంత్రి కె.చంద్రశేఖరరావు ఆదేశాల కనుగుణంగా రాష్ట్రంలోని 552 సినిమా హాళ్ల ద్వారా దాదాపు 20 లక్షలకు పైగా విద్యార్థులకు గాంధీ సినిమా ఉచితంగా ప్రదర్శిస్తున్నారు. ఇంత పెద్ద స్థాయిలో ఉచితంగా ప్రదర్శించడం దేశంలోనే ఇది మొదటిసారి.గాంధీ సినిమా ప్రదర్శనకు తెలంగాణ రాష్ట్రం నుంచి అద్భుతమైన స్పందన రావడంతో చత్తీస్‌గఢ్,రాజస్తాన్,హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు గాంధీ చిత్రప్రదర్శన ఏర్పాటు చేసిన తీరుపై రాష్ట్ర ప్రభుత్వ అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం రెండు వారాల పాటు అంటే ఆగస్టు 8 నుంచి 22 వరకు నిర్వహిస్తున్న స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలలో భాగంగా స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని చాటి చెప్పే పక్షం రోజులు సాంస్కృతిక కార్యక్రమాలు,గాంధీ సినిమా ప్రదర్శన,బుక్ ఫెయిర్ నిర్వహించడం,ఫోటో ఎగ్జిబిషన్ వంటి అనేక ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా నేటి తరం పిల్లలను స్వాతంత్ర్య పోరాటంపై చైతన్యవంతం చేసేందుకు జాతిపిత మహాత్మాగాంధీ బయోపిక్‌ను ప్రదర్శించాలని సిఎం కెసిఆర్ అధికారులను ఆదేశించగా, తెలంగాణ ప్రభుత్వం గాంధీ సినిమా ఉచిత ప్రదర్శనను ప్రారంభించింది. రోజుకు 2.50లక్షల మంది విద్యార్థులకు గాంధీ చిత్రాన్ని ప్రదర్శించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో దాదాపు 20లక్షల మంది స్కూళ్లకు వెళ్లే పిల్లల్లో దేశభక్తిని పెంపొందించేందుకు జాతిపిత జీవితచరిత్ర ఆధారంగా గాంధీ చిత్రాన్ని ఆగస్టు 09 నుంచి 11 వరకు,ఆగస్టు 16 నుంచి 21వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా 552 థిఇయేటర్లలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1.15 గంటల వరకు ప్రదర్శిస్తున్నారు. ఈ చిత్రం హిందీ,ఇంగ్లీష్ వెర్షన్‌లలో ప్రదర్శించబడుతుందని మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ అరవిందకుమార్ తెలియజేశారు.

విద్యార్థులచే తెలుగు సంక్షేమ భవనం ముట్టడి

ఫీజు బకాయిలు చెల్లించాలి, స్కాలర్‌షిప్‌ల రేట్లు పెంచాలి

రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్

ప్రసంగిస్తున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 18, ప్రభాతవార్త: ఇంజనీరింగ్, డిగ్రీ, పిజి తదితర కోర్సులు చదువుతున్న 14 మంది ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టి విద్యార్థులకు గత రెండు సంవత్సరాల ఫీజుల బకాయిలు 3300 కోట్లు తక్షణమే విడుదల చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్‌లు రెండు రెట్లు పెంచాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు బడ్జెట్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. తెలంగాణ బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులు గురువారం ఫీజుల బకాయిలు చెల్లించాలని, స్కాలర్‌షిప్‌లు పెంచాలని డిమాండ్ చేస్తూ తెలుగు సంక్షేమ భవనాన్ని ముట్టడించిన సందర్భంగా ఆయన ప్రసంగించారు. గత రెండు సంవత్సరాలుగా ఫీజుల బకాయిలను చెల్లించకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు చెల్లించమని తీవ్రంగా వత్తిడి చేస్తున్నాయని, క్లాసుల నుంచి బయటకు పంపుతూ అవమానిస్తున్నాయని, దీంతో విద్యార్థులు మనోవేదనకు గురవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. ర్యాంకులతో సంబంధ లేకుండా ప్రభుత్వం అందరికి పూర్తి ఫీజులు చెల్లించాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ ముట్టడిలో బిసి నేతలు వేముల రామకృష్ణ, నీల వెంకటేష్, గుజ్జ కృష్ణ, లాల్ కృష్ణ, చంటి ముదిరాజ్, అనంతయ్య, నర్సింహ్మగౌడ్, నికిల్, దీపిక తదితరులు పాల్గొన్నారు.

త్వరలో సినీ షూటింగ్స్ మొదలు

మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌తో అగ్రిమెంట్

ఒటిటిల్లో 8 వారాల తర్వాతే సినిమాలు

ప్రొడ్యూసర్ల గిల్డ్ నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: సినిమా నిర్మాణ వ్యయాన్ని నియంత్రించాలని చేస్తున్న సమ్మెకు త్వరలోనే ముగింపు పలికే అవకాశాలు కన్పిస్తున్నాయి. అలాగే థియోటర్లలో సినిమా విడుదలైన 8 వారాల తర్వాతనే ఓటీటీల్లో ప్రారంభించాలని నిర్మాతలు అందరూ ఏకాభిప్రాయానికి వచ్చారు. అయితే వీపీఎఫ్ చార్జీలపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. హైదరాబాద్ ఫిల్మ్‌నగర్‌లోని తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌లో గురువారం ప్రొడ్యూసర్స్ గిల్డ్ (నిర్మాతల మండలి) తరపున నిర్మాత దిల్‌రాజు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం చిత్ర పరిశ్రమలో నెలకొన్న సమస్యలను ఒక్కోదాన్ని పరిష్కరించుకుంటూ త్వరలోనే షూటింగ్స్ మొదలు పెడతామని భావిస్తున్నట్లు చెప్పారు. అలాగే నిర్మాణ వ్యయం తగ్గించేందుకు ఎలా వ్యవహరించాలో మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా)తో ఒక అగ్రిమెంట్ చేసుకున్నామని తెలిపారు. నిర్మాతలు అడిగిన ప్రశ్నలకు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ సానుకూలంగా స్పందించిందన్నారు. దర్శకులు, ఇతర సాంకేతిక నిపుణులతో చర్చలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. సినిమా నిర్మాణ వ్యయంలో వృధా ఖర్చులను ఎలా తగ్గించుకోవాలో అనేదానిపై వారితో చర్చిస్తున్నామని వివరించారు. మరో రెండు మూడు రోజుల్లో అన్ని అంశాలు ఒక కొలిక్కి వస్తాయని చెప్పారు. ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్‌తో కూడా చర్చలు పూర్తి అయ్యాయని వెల్లడించారు. ఒకటి రెండు సమస్యలు ఉన్నాయని, వాళ్లు అడుగుతున్న వేతనాలకు నిర్మాతలు ఇంచుమించు దగ్గరగా ఉన్నారని తెలియచేశారు. వర్కింగ్ కండిషన్స్ గురించి కొంత స్పష్టత రావాల్సి ఉందన్నారు. అది కూడా ఒకటి రెండు రోజుల్లో కొలిక్కి వస్తుందని తెలిపారు. తుది సమావేశంలో ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు. అయితే ఈలోగానే షూటింగ్స్ మొదలవుతాయన్న వార్తలు వస్తున్నాయని, వాటిలో ఎంత మాత్రం నిజం లేదని చెప్పారు. కాగా ఓటీటీలో సినిమా విడుదల చేసే విషయమై నిర్మాతలందరూ ఒక నిర్ణయానికి వచ్చామని వెల్లడించారు.

ఇక నుండి విడుదలయ్యే ప్రతీ సినిమా 8 వారాల తర్వాతే ఓటీటీలో ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకూ అగ్రిమెంట్ పూర్తయిన వాటిని కూడా పరిశీలిస్తున్నామన్నారు. ప్రస్తుతం విడుదలకు సిద్ధమవుతున్న, షూటింగ్‌లు జరుపుకొంటున్న సినిమాలన్నీ థియోటర్‌లో విడుదలైన 8 వారాలు అంటే 50 నుండి 60 రోజుల తర్వాతే ఓటీటీలో ప్రదర్శించబడతాయని పేర్కొన్నారు. అలాగే థియోటర్, మల్టీప్లెక్స్‌లలో టికెట్ ధరలు, తినుబండారాల ధరలు ప్రేక్షకులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి కోరామని తెలియచేశారు. అందుకు వాటి యాజమాన్యాలు సానుకూలంగా స్పందించాయన్నారు. ఈ విషయమై అతి త్వరలో ఎగ్జిబిటర్స్‌తో ఒక ఒప్పందం చేసుకోబోతున్నట్లు చెప్పారు.ఇక వీపీఎఫ్ చార్జీలపై ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. బాలివుడ్ కూడా తెలుగు చిత్ర పరిశ్రమలో జరుగుతున్న సమ్మె, వాటి తాలూకా చర్చల వైపు ఆసక్తిగా చూస్తోందన్నారు. మనం తీసుకునే నిర్ణయాలను ఇతర భాషలకు చెందిన సినిమా వారు కూడా ఆచరించడానికి సిద్ధంగా ఉన్నారని తెలియచేశారు.

విద్యుత్ పంపిణీలో తెలంగాణ దేశంలోనే నం. 1

- సంస్థ అర్థిక పటిష్టతకు ఉద్యోగులు సమష్టిగా కృషి చేయాలి
- ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి ప్రభాకర్‌రావు

అకౌంట్స్‌ఆఫీసర్స్ భవనం శంకుస్థానలో పాల్గొన్న సిఎండిలు ప్రభాకర్ రావు, రఘుమారెడ్డి, కార్యదర్శి అంజయ్య తదితరులు

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త: విద్యుత్ పంపిణీలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్‌వన్ స్థానంలో నిలిచిం దని అయితే ఆర్థికంగా పటిష్టత సాధించాల్సిన అవసర ముందని టిఎస్‌ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి ప్రభాకర్‌రావు అన్నారు. ఈమేరకు గురువారం ఖైరతాబాద్ మింట్ కాంపౌండ్‌లో "విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్" నూతన భవన నిర్మాణపనుల శంకుస్థాపన కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై టిఎస్ ఎస్‌పిడిసిఎల్ ఎండీ రఘుమారెడ్డి, జెఎండీ శ్రీనివాస్‌రావుతో కలిసి భూమిపూజలో పా ల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎండి ప్రభాకర్ రావు మాట్లా డుతూ మీటర్స్ సేల్స్ పెంచడంతోపాటు, సాంకేతికతను మెరుగుపరుచు కుంటూ మరింత ముందు వెళ్లాలని సూచించారు. రెవెన్యూ అభివృద్ధి సాధించి నప్పుడే సంస్థలు అభివృద్ధిపథంలో నడు స్తాయని తెలిపారు. ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్‌లో ముందు న్నామని ఫైనాన్స్‌యల్‌గా ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. టిఎస్‌ఎస్‌పిడిసిఎల్ ఎండి రఘుమారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు అందరూ కష్టపడి పనిచేసి సంస్థల అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. అదేవిధంగా విద్యుత్ అకౌంట్స్‌అధికారులు భవన నిర్మాణం ఏడాదిలోగా పూర్తి చేసుకుని ప్రారంభించుకోవాలన్నారు. విద్యుత్ అకౌంట్స్ అధికారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.అంజయ్య మాట్లాడుతూ భవన నిర్మాణ భూమిపూజకు హాజరైన ప్రభాకర్‌రావుకు అలాగే భవన నిర్మాణానికి స్థలం కేటాయించిన టిఎస్ ఎస్‌పిడిసిఎల్ ఎండీ రఘుమారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ విద్యుత్ రంగం రైతులకు, వినియోగదారులకు, పరిశ్రమలకు 24గంటల విద్యుత్ అందిస్తుందని ఈరంగం అగ్రగామిగా ఉందంటే సిఎండీ ప్రభాకర్‌రావు నిరంతర కృషి వల్లే సాధ్యమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన విద్యుత్‌రంగ సంస్కరణలు పేద, మధ్యతరగతి రైతులకు తీవ్రనష్టం కలిగించే విధంగా ఉందని భావించి ఆసంస్కరణలను అసెంబ్లీ సాక్షిగా తిప్పికొట్టిన సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్ హెచ్‌ఆర్‌డి అశోక్‌కుమార్, టిఎస్‌ఎస్‌పిడిసిఎల్ డైరెక్టర్లు శ్రీనివాస్‌రెడ్డి, స్వామిరెడ్డి, నర్సింహ్మారావు, పర్వతం, రెడ్‌కో ఎండీ జానయ్య, ఎన్‌పిడిసిఎల్ డైరెక్టర్ ఫైనాన్స్ తిరుపతిరెడ్డి, సివిఒ మురళీధర్‌రావు, సిఎఫ్ఒ అనురాధ, అలాగే అసోసియేషన్ అధ్యక్షులు అశోక్, షరీఫ్, శ్యామలరావు, పరమేష్, అనిల్, అనురాధ, వీరస్వామి, మురలయ్య తదితరులు పాల్గొన్నారు.

44వ జాతీయ రహదారిపై దోపిడీ దొంగలు హల్‌చల్

నలుగురు డ్రైవర్లపై కత్తులతో దాడి

మెదక్, ఆగస్టు 18, ప్రభాతవార్త: మెదక్ జిల్లా తూప్రాన్ 44వ జాతీయ రహదారిపై దోపిడి దొంగలు



గురువారం హైదరాబాద్‌లో గాంధీ విగ్రహం ముందు పుష్పాభిషేకం చేస్తున్న విద్యార్థులు

విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంటున్న గాంధీ చిత్రం

సిఎం కెసిఆర్ ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా 552 థియేటర్లలో ప్రదర్శన

ఇప్పటి వరకు తిలకించిన 22.50 లక్షల మంది విద్యార్థులు

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త : నాటి దేశ పరిస్థితిని, స్వాతంత్ర్య ఉద్యమ తీరును, ఉద్యమకారుల త్యాగాలను నేటి తరాలకు అవగాహన కలిగించడంలో భాగంగా జాతిపిత మహాత్మా గాంధీ బయోపిక్‌ను ప్రదర్శింపజేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్‌ను ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా 552 థియేటర్లలో గాంధీ చిత్రాన్ని ప్రదర్శిస్తుండగా, ప్రతీ రోజు 2.50 లక్షల మంది విద్యార్థులు ఈ చిత్రాన్ని ఉచితంగా వీక్షిస్తున్నారు. ఈనెల 9 నుంచి 11 వరకు, ఆగస్టు 14 నుంచి 21 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఈ సినిమా ప్రదర్శన కొనసాగనుంది. నాటి స్వాతంత్ర్య ఉద్యమ తీరుతెన్నులు, బ్రిటీష్ వారి దమనరీతిని దీటుగా ఎదుర్కునేందుకు సువిశాల దేశంలోని ప్రజలందరినీ కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ఐక్యపరిచేందుకు తరతరాలుగా భారతీయులు ఆచరిస్తున్న అహింసనే ఆయుధంగా చేసుకుని భారత స్వాతంత్ర్యోద్యమానికి దిక్సూచిగా నిలచిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ. దక్షిణాఫ్రికాలో న్యాయవాదిగా పనిచేసిన తొలి రోజుల్లోనే బ్రిటీష్ జాత్యంహంకారంపై అహింసాత్మక నిరసనను వ్యక్తం చేశారు. అహింస బలహీనత కాదనీ, వ్యక్తి మానసిక పటుత్వానికి ప్రతీకగా ప్రగాఢంగా విశ్వసించి ఆచరించిన గొప్ప వ్యక్తి గాంధీ...అనంతరం దేశానికి తిరిగి వచ్చి సత్యం, అహింసలను ఆయుధాలుగా దేశ ప్రజలను సంఘటిత పరచి స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించారు. దాదాపు రెండు శతాబ్దాల పాటు రగిలిన స్వేచ్ఛా పిపాసను నెరవేర్చారు. అలాగే, మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకుని నేటి ముఖ్యమంత్రి, నాటి ఉద్యమ నేత కె.చంద్రశేఖర రావు తెలంగాణ ఉద్యమంలో ఎలాంటి అవాంఛనీయ, ఆసాంఘిక సంఘటనలకు తావివ్వకుండా అందరినీ ఐక్యం చేసి రాష్ట్రాన్ని సాకారం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శితమవుతున్న గాంధీ సినిమా భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది. అందరిలో సంఘటితంగా పెంపొందిస్తుంది. సినిమా విడుదల అయి 40 ఏండ్లు అయినప్పటికీ నేటి సమాజానికి ఆదర్శనీయమైన ఆశయాలను స్ఫురణకు తెస్తున్న చిత్రం గాంధీ.

సర్దార్ పాపన్నగౌడ్ వీరత్వానికి ప్రతీక

పోకడలకు వ్యతిరేకంగా సబ్బండ వర్గాలను ఏకం చేసి, పాపన్న పోరాడిన తీరు గొప్పదని సిఎం కెసిఆర్ అన్నారు. సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలను, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూ బడుగు బలహీన వర్గాల నాయకత్వాన్ని సముచితంగా గౌరవించుకుంటున్నదని సిఎం కెసిఆర్ అన్నారు. అణచివేత,వివక్షకు వ్యతిరేకంగా పాపన్నగౌడ్ ప్రదర్శించిన ఆత్మగౌరవ పోరాట స్ఫూర్తిని తెలంగాణ రాష్ట్రం కొనసాగిస్తుందని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు.

సోనియా అపాయింట్‌మెంట్ కోరిన కోమటిరెడ్డి, శశిధర్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 18 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీను కలిసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అందులో భాగంగానే సోనియాగాంధీ అపాయింట్‌మెంట్‌ను భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మరో సీనియర్ నేత మర్రిశశిదర్‌రెడ్డిలు కోరారు. గత కొంత కాలంగా టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్న తీరుపై అసంతృప్తితో ఉన్న నేతలు కొందరు పార్టీని వీడి వెళ్ళిపోతుండగా, మరికొందరు పరిస్థితులను అధిష్టానం వద్దకు క్యూలు కడుతున్నారు. అందులో భాగంగానే రాష్ట్రంలోని పరిస్థితులను సోనియాగాంధీ వద్ద వివరించేందుకు కోమటిరెడ్డి, మర్రిశశిధర్‌రెడ్డిలు సిద్ధమయ్యారు. పార్టీలోజరుగుతున్న పరిణామాలను, తమకు జరుగుతున్న అన్యాయాన్ని సోనియాగాంధీ దృష్టికి తీసుకుని వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

21న మునుగోడులో అమిత్ షా బహిరంగ సభ

షెడ్యూల్ ఖరారు

హైదరాబాద్, ఆగస్టు 18 ప్రభాతవార్త: కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటన ఖరారు అయింది. మునుగోడు ఉప ఎన్నిక నేపథ్యంలో ఈనెల 21వ తేదిన భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు బిజెపి నేతలు సిద్ధమవుతున్నారు. ఈనెల 21న మధ్యాహ్నం 3.40 గంటలకు ప్రత్యేక విమానంలో శంషాబాద్ ఏయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో 4.15గంటలకు మునుగోడుకు చేరుకుంటారు. 4.40గంటల నుంచి 6గంటల వరకు మునుగోడు సభలో పాల్గొంటారు. ఈ సందర్భంగా హోంమంత్రి సమక్షంలో కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డి కాషాయకండువా కప్పుకుంటారు. తిరిగి అమిత్ సా 6.25గంటలకు శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని 6.30 గంటలకు ఢిల్లీకి వెళ్లారు. మునుగోడు ఉప ఎన్నిక, రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అమిత్ షా రాష్ట్ర నేతలకు దిశా నిర్దేశనం చేయనున్నారు.

సిజెఐ ఎన్వీ రమణ కీలక వ్యాఖ్యలు

చెప్పాల్సినవి చాలా ఉన్నాయి: ఆ రోజు చెబుతా

న్యూఢిల్లీ, ఆగస్టు 18: సిజెఐ ఎన్వీ రమణ కీలక వ్యాఖ్యలు చేశారు. సిజెఐగా ఎన్వీ రమణ మరికొద్ది రోజుల్లో పదవీ విరమణ చేయనున్నారు. తన సుదీర్ఘ కెరీర్‌లో ఎన్నో విజయాలు ఉన్నాయి. అదే సమయంలో ఆయన చెప్పాలనుకుంటున్న విషయాలు చాలా ఉన్నాయి. అదే అంశాన్ని వివరిస్తూ జస్టిస్ ఎన్వీ రమణ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను చెప్పాల్సిన విషయాలు చాలా ఉన్నాయని చెబుతూ, పదవీ విరమణకు ముందు ఎలాంటి వ్యాఖ్యలూ చేయదలచుకోలేదని స్పష్టం చేశారు. తన వీడ్కోలు ప్రసంగంలో అన్ని అంశాలను చెబుతానంటూ ఆసక్తి పెంచారు. అప్పటివరకు వేచి ఉండండంటూ ఆయన వ్యాఖ్యానించారు. ఇప్పుడు ఈ వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. సుప్రీంకోర్టు రిజిస్ట్రీ పనితీరు గురించి సీనియర్ న్యాయవాది దుష్యంత్ దవే చేసిన వ్యాఖ్యల సందర్భంగా సిజెఐ స్పందించారు. విచారణ జాబితాలో ఉన్న ఓ కేసును తొలగించడంపైన దవే వ్యాఖ్యలు చేశారు. చివరి నిమిషంలో అలా తొలగించడం న్యాయవాదులకు తీవ్ర ఇబ్బందులను తెచ్చిపెడుతోందంటూ దవే సిజెఐ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తాము ముందు రోజు నుంచి కేసును వింటామని, కక్షిదారులు, న్యాయవాదులతో ఎన్నోసార్లు మాట్లాడుతామని చెబుతూ, అంతా అయ్యాక నేను డిలీజ్ అవటం ఇబ్బందిగా మారుతోందని దవే వివరించారు. రిజిస్ట్రీ మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆ సమయంలో జస్టిస్‌ఎన్వీ రమణ తాను అన్ని విషయాలు పదవీ విరమణ సమయంలో వెల్లడిస్తామని చెప్పుకొచ్చారు. అదే విధంగా, ఎన్నికల్లో ఓటు వేసే హక్కు ప్రవాస భారతీయులకూ కల్పించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం స్పందించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతో సిజెఐ ఎన్వీ రమణ పదవీ విరమణ సమయంలో ఏ అంశాలు ప్రస్తావిస్తారనేది వేచి చూడాల్సిందే.

200 ఊళ్లు ఇంకా నీళ్లలోనే

ప్రజాపక్షాలు ఆరోపిస్తున్నాయి. పుట్టి పెరిగిన తరువాత ఇంతటి దారుణమైన వరద పరిస్థితులను చూడని వందలాది కుటుంబాలు ఈ పరిస్థితిల్లో ఉన్న ఊరిని, సొంత గూడును వదిలి ఉండలేక, ఇక్కడ నివసించలేక, ముంపు గ్రామాల నుండి ఎగువ ప్రాంతాలకు తరలిపోతున్నారు. బూర్గంపహాడ్ మండలం సారపాక పంచాయతీలోని సుందరయ్యకాలనీ పూర్తిగా 43 రోజుల నుండి గోదావరి ముంపులో కొనసాగడంతో అక్కడ ప్రజలు దిక్కులేని పరిస్థితిలో సొంత గూడును వదిలి అదే పంచాయతీలోని మణుగూరు క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న అటవీ ప్రాంతంలో తలదాచుకోవడానికి చేరుకున్నారు. తినడానికి తిండి గింజలను, కట్టుకోవడానికి బట్టలను సర్వం గోదావరి వరదలకు కోల్పోయి దాతల సహకారంతో కాలం వెళ్ళదీస్తుండగా ఈ నెల 9వ తారీఖు నుండి మరలా గోదావరి పొంగి కాలనీని ముంచెత్తడంతో పూర్తి నిరాశ్రయులుగా మారి కట్టుకున్న గూడును విడిచిపెట్టి అడవిబాటను పట్టారు. ఇంత చింద్రమైన జీవితాలను చూసి కరుణించని ఫారెస్టు అధికారులు ఎటువంటి దయా, జాలి, కరుణ లేకుండా తక్షణమే అటవీ ప్రాంతం ఖాళీ చేసి వెళ్ళిపోవాలని హుకుం జారీ చేయడంతో తలదాచుకోవడానికి వచ్చిన వందలాది మంది మహిళల ఆవేదన కట్టలు తెంచుకుని ఒక్కసారిగా ఫారెస్టు అధికారులపై విరుచుకుపడ్డారు. అటు గోదావరి పొమ్మంటుంది.. ఇటుఅధికారులు గాలికి వదిలేశారు కనీసం అడవిలో ఉన్న తలదాచుకుందామంటే అధికారులు పొమ్మంటున్నారు. మాకు ఈ భూమిపై బతికే అర్హత లేదా అని, మా కష్టాలను అర్థం చేసుకునే వారే లేరా అని బోరున విలపిస్తున్నారు. ఇటువంటి పరిస్థితులను చూస్తుంటే రాబోయే రోజుల్లో పోలవరం పూర్తి అయితే భద్రాచలంపరిస్థితి ఏంటని అనేక మంది ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలకులు ఈ ప్రాంత ప్రజలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి శాశ్వతపరిష్కారం చూపించాలని, అప్పుడే భద్రాచలంమనుగడ కొనసాగుతుందని, లేకపోతే కాలగర్భంలో కలిసిపోక తప్పదని ప్రజా సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

సెస్ విద్యుత్ సిబ్బంది నిరసన బాట

గ్రామాలు, అలాగే సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో ఉండే 2.54 లక్షల వినియోగదారులు ఉన్నారు. ఈ విద్యుత్ సరఫరా సంఘంలో 372 మంది సిబ్బంది పనిచేస్తుండగా, వీరికి నెల వారీగా దాదాపు 2.60 కోట్ల రూపాయల మేర వేతనాలుగా చెల్లిస్తారు. విద్యుత్ సరఫరా సహకార సంఘంలో ఏడేళ్ల నుండి హెల్పర్లగా పనిచేస్తున్న వారికి మూడేళ్ల క్రితం పర్మినెంట్ కాగా, రండేళ్ల కిందట ప్రొబేషన్ డిక్లేర్ అయిందని సిబ్బంది చెబుతున్నారు. ప్రొబేషన్ పూర్తయిన ఏడాదికి పదోన్తి ఇవ్వాల్సి ఉన్నా ఇంత వరకూ ఇవ్వలేదని ఆరోపిస్తున్నారు. గత ఆరు నెలలుగా పదోన్నతలు ఇవ్వాలని కోరుతున్నా విద్యుత్ సరఫరా సహకార సంఘం యాజమాన్యం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే జూలై 15 సమ్మె నోటీసు ఇచ్చామని, ఈ నెల 21వ తేదీ నుండి సంపూర్ణ సమ్మెకు దిగుతామని స్పష్టం చేస్తున్నారు.

కితాబిచ్చి మతలబా?

మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యేలు ముఠాగోపాల్, మాణిక్‌రావు, సంద్ర వెంకట వీరయ్య,ఎమ్మెల్సీ తాత మధుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టును అంతకు ముందు మెచ్చుకున్న నోళ్లతోనే పుచ్చిపోయిన మాటలు మాట్లాడుతున్నారని, ఒకసారి ఫ్లాష్‌బాక్‌లోకి వెళ్లండని, మీ మతి మరుపును పరీక్షించుకోవాలని ఆయన పేర్కొన్నారు. పార్లమెంట్ సాక్షిగా కాళేశ్వరం చెప్పిన నిజాలను ఇప్పుడు అబద్దాలుగా ప్రచారం చేస్తున్నారంటే చట్ల సభలు బిజెపికి ఎంత చులకనగా మారాయో అర్థమవుతుందని వ్యాఖ్యానించారు.అవినీతి జరిగితే అనుమతులు ఎలా ఇచ్చారు? మీకు నచ్చినప్పుడు నీతి, నచ్చనప్పుడు అవినీతా? కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతిలిచ్చింది మీరే, అప్పులు ఇచ్చింది మీరే, పిఎం మోడీ గతంలో కెసిఆర్ తీరును మెచ్చుకోలేదా అని ప్రశ్నించారు. నితిన్ గడ్కరీ కాళేశ్వరాన్ని తెలంగాణ గ్రోత్ ఇంజిన్ అన్నారని, కేంద్ర జల సంఘం చైర్మన్ మసూద్ హుస్సేన్ కాళేశ్వరం ప్రాజెక్టును అద్భుతం అన్నారని పేర్కొన్నారు. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజీవ్‌శర్మ కాళేశ్వరం ప్రాజెక్టుకు అప్పులివ్వడాన్ని గట్టిగా సమర్థించారని, ఇది తెలంగాణకు లాభదాయక ప్రాజెక్టు అని, రాజీవ్‌శర్మ కాళేశ్వరం అప్పులను సద్వినియోగం చేసుకుంటున్న తీరును ప్రశంసించారన్నారు. దేశానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఆదర్శమని చెప్పారు. ఇది ఇంజనీరింగ్ అద్భుతం అని మెచ్చుకున్నారు. సమయానికి ముందే ప్రాజెక్టు పూర్తయిందని కితాబిచ్చారు. ఈ సందర్భంగా మోడీ,గడ్కరీ,మసూద్ హుస్సేన్,రాజీవ్ వీడియోలను ప్రదర్శించారు) అందరి మాటలు కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుకూలంగా ఉన్నాయని,ఇవన్నీ మేము చెప్పినవి కాదన్నారు. ఆరోజేమో కాళేశ్వరం గ్రోత్ ఇంజిన్... మరి ఈ రోజు ఎందుకు బిజెపి నేతలు ఇలా మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. కెసిఆర్ మోడీ తీరును తప్పుబడుతున్నందుకే బిజెపి కాళేశ్వరంపై మాట మార్చిందని, 22 జులై 2021న కేంద్ర మంత్రి విశ్వేశ్వర్ తుడు కాళేశ్వరంలో అవినీతి జరగలేదని పార్లమెంట్ సాక్షిగా చెప్పారని పేర్కొన్నారు. ఇప్పటి మంత్రి షేకావత్ కూడా పార్లమెంట్ వేదిగ్గా కాళేశ్వరంలో అవినీతి జరగలేదని, ఇప్పుడు రాజకీయం కోసమే బిజెపి విమర్శలు చేశారని తప్పుపట్టారు. గోదావరికి 1986లో అత్యధిక వరద వచ్చిందని, 107.05 మీటర్ల మేర వరద ప్రవహించిందని, ఆ రికార్డును మొన్న గోదావరి వరదలు అధిగమించాయన్నారు. మొన్నటి వరదల స్థాయి 108 మీటర్లు దాటిందని, ఇది ప్రకృతి వైపరీత్యమని, ఒక ప్రత్యేక పరిస్థితి, 1986లో నమోదైన అత్యధిక వరద కంటే ఎక్కువగా వచ్చిందని, వరద పరిమాణం 29లక్షల క్యూసెక్కులకు పైగా ఉందన్నారు. 1986లో కాళేశ్వరం వద్ద సిడబ్ల్యుసి వాళ్లు నమోదు చేసిన అత్యధిక వరద మట్టం 107.05 మీటర్లు అని, ఈ మట్టాన్ని పరిగణలోకి తీసుకునే మేడిగడ్డ బ్యారేజీ,కరకట్టలు పంప్ హౌజ్ రెగ్యులేటర్ నిర్మించడం జరిగిందన్నారు. ఈ ఏడాది గోదావరి అత్యధిక వరద మట్టం 108.2 మీటర్లుగా నమోదైందన్నారు. అంటే 1986 మట్టం కన్నా 1.2 మీటర్లు అధికమని, ఈ అసాధారణ వరద వల్లనే పంప్‌హౌజ్ రెగ్యులేటర్ గేట్ల రబ్బర్ సీల్స్ ఊడిపోయినందు వల్ల ఫోర్‌బే లోకి పెద్ద ఎత్తున నీళ్లు వచ్చాయన్నారు. అదే సమయంలో అతి భారీ వర్షాలకు పంప్‌హౌజే 220 కెబి సబ్‌స్టేషన్‌కు విద్యుత్ సరఫరా చేసే విద్యుత్ టవర్లు కూడా కూలిపోయాయన్నారు. నీట మునిగిన పంపులను పునరుద్ధరించే బాధ్యత పూర్తిగా ఏజెన్సీదేనని, రాష్ట్ర ప్రభుత్వంపై అదనంగా పడే భారం ఏమీ లేదన్నారు. పంప్‌హౌజ్‌కి కరెంటు సరఫరా లేకపోవడం వల్ల ఇంజనీర్లు ఫోర్ బే లో నీటిని తోడేయ లేకపోయారని, దీంతో ఫోర్ బే రక్షణ గోడపై వత్తిడి పెరిగి కొంత భాగం కూలిపోయిందన్నారు. ఇది ప్రకృతి విపత్తు వల్ల జరిగిందని స్పష్టంగా తెలిసిపోతున్నా,డిజైన్ లోపమని నాణ్యతా లోపమని సంకుచిత దివాళా కోరు రాజకీయాలు చేస్తున్నారన్నారు. 3 బ్యారేజీలు, 16 జలాశయాలు,21 పంప్‌హౌజ్‌లు, 98 కిలోమీటర్ల డెలివరీ పైపులు,203 కిలోమీటర్ల సొరంగాలు,భారీ విద్యుత్ సబ్ స్టేషన్లు ఇలా వందలాది కంపోనెంట్స్ ఉన్న కాళేశ్వరంలో రెండు పంప్‌హౌజ్‌లు మాత్రమే నీట మునిగితే మొత్తం ప్రాజెక్టు యే నీట మునిగిందని గోబెల్స్ ప్రచాం చేస్తున్నారని దుయ్యబట్టారు. సెప్టెంబర్ నెలాఖరు నాటికి కాళేశ్వరం పంప్‌హౌజ్‌ను పునరుద్ధరించి యథావిధిగా నీటిని ఎత్తిపోస్తామని చెప్పారు. రెండు పంప్ హౌజ్‌లు తప్ప అన్నీ ఇప్పుడుకూడా పనిచేస్తున్నాయని, ఇప్పటికే 31 టిఎంసీల నీటిని ఎత్తిపోసి రబీకి సిద్ధంగా ఉంచామని, మొన్న పంద్రాగస్టునాడు ఎత్తిపోసిన నీళ్లకు త్రివర్ణ శోభను కల్పించామన్నారు.

మునుగోడులో రాజగోపాల్‌రెడ్డి అనుచర వర్గానికి కాంగ్రెస్ చెక్

హైదరాబాద్, ఆగస్టు 18 ప్రభాతవార్త: మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి రాజగోపాల్‌రెడ్డి అనుచర వర్గానికి కాంగ్రెస్ చెక్ పెడుతుంది. ఇప్పటికే మునుగోడు మండలా అధ్యక్షులను తొలగించారు. తాజాగా నల్గొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జితేందర్‌రెడ్డిని తొలగిస్తూ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి ఆదేశాలు ఇచ్చారు. నల్గొండ జిల్లా కొత్త అధ్యక్షుడిగా రాజా రమేష్‌ను నియమించారు. కాగా పార్టీ పదవుల్లో రాజగోపాల్‌రెడ్డి అనుచరులు ఉండటం, ఆయన వెంటే ఉండడంతో వారిని తొలగిస్తూ వారి స్థానిలో మరొకరిని నియమిస్తున్నారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలకు భరోసా కల్పించే కార్యక్రమాలను చేపడుతున్నారు. ఆరు మండలాల అధ్యక్షులను సస్పెండ్‌చేసి త్రిమెన్ కమిటీలను ఏర్పాటు చేశారు.

వారం - వర్జ్యం

19-8-2022 శుక్రవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి మఖ
అష్టమి రా.12-34; కృత్తిక తె.4-21
వర్జ్యం మ.3-37 ల 5-18
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

వార్తాఫలం

మేషం: ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. సంఘంలో కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

వృషభం: కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

మిథునం: వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. ఆకస్మిక ఖర్చులుంటాయి.

కర్కాటకం: చిరు వ్యాపారులకు బాగుంటుంది. ఆకస్మిక ప్రయాణం సూచన.

సింహం: శుభ కార్యాలకు హాజరవుతారు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

కన్య: విదేశీ వస్తువులపై ఆసక్తి ఏర్పడుతుంది. చిన్ననాటి మిత్రులను కలుస్తారు.

తుల: ఆహార, ఆరోగ్య సలహాలు పాటించండి. అనుకోని ఖర్చులు వచ్చి పడతాయి.

వృశ్చికం: వివాదాలకు దూరంగా ఉండండి. స్త్రీలకు స్థిరాస్తులు లభిస్తాయి.

ధనుస్సు: చిన్ననాటి మిత్రులకు సహాయ సహకారాలు అందిస్తారు. చర్చలు వాయిదా.

మకరం: వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. ఎదురు చూస్తున్న సమాచారం తెలుస్తుంది.

కుంభం: వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. ఆకస్మిక ధన లాభ సూచన.

మీనం: అనాథలకు ఆశ్రయం కల్పిస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యంగా ఉంటాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

రాష్ట్రంలో తాజా కేసులు 435

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 18: రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. గురువారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 435కేసులు నమోదైనట్లు వైద్యఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,30,815పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 29,590మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,71,06,301 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,23,884మంది కోలుకోగా (99.17 శాతం) గురువారం 612 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 2820కు చేరింది.గురువారం నమోదైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో 199 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

'విద్యుత్' వేటు!

ఇండియన్ ఎనర్జీ ఎక్స్చేంజ్‌ని ఒత్తిడికి గురి చేసినట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయం వల్ల సమీపకాలంలో ఎనర్జీ ఎక్స్చేంజ్‌లో కరెంటు కొనుగోలు చేయబడిన వాల్యూమ్‌లు ప్రభావితం కావచ్చని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే పవర్ ట్రేడిగ్ ప్లాట్‌ఫారమ్ గురువారం బిఎస్‌ఇలో దాదాపు 3.6 శాతం క్షీణించి ఒక్కొక్కటి 166.35 రూపాయల వద్ద ముగిసింది. కొన్ని రాష్ట్రాలు అభ్యర్థన చేయడంతో పవర్ ఎక్స్చేంజ్‌లలో ట్రేడింగ్‌ను గురువారం కొన్ని గంటల పాటు పొడిగించడం విశేషం.

కోర్టుకు వెళతాం: టిఎస్ ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి బకాయిలు ఉన్నాయనే పేరుతో విద్యుత్ ఎక్స్చేంజ్‌లో కరెంటు కొనుగోలు విషయమై పాల్గొనకుండా నిషేధం విధించడంపై కోర్టుకు వెళ్లనున్నట్లు తెలంగాణ జెన్‌కో, ట్రాన్స్‌కో సిఎండి డి ప్రభాకర్‌రావు తెలిపారు. విద్యుత్ ఎక్స్చేంజ్‌లో పాల్గొనకుండా నిషేధం విధించడం కోర్టు ధికరణ కిందకు వస్తుందన్నారు. విద్యుత్ ఎక్స్చేంజ్‌లో కొనుగోలు చేయకుండా తెలంగాణపై నిషేధం విధించడం వల్ల రాష్ట్రంలో విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం ఉండదని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరా విషయమై ప్రజలు తమతో సహకరించాలని కోరారు.

రెవెన్యూ సేవలకు బ్రేక్

సమానంగా వేతనాలు, అర్హులైన వారికి ప్రమోషన్లు, వారసత్వ ఉద్యోగాలు కల్పించాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం నెరవేర్చనందుకు నిరసనగా వీఆర్‌ఏలు గత 24 రోజులుగా విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొంటున్నారు. అలాగే, క్షేత్ర స్థాయిలో భూ సంబంధిత విచారణలను సైతం వీఆర్‌ఏలే నిర్వర్తిస్తుంటారు. వీరి సమ్మెతో ఈ కార్యకలాపాలకు సైతం గత కొద్ది రోజులుగా బ్రేక్ పడింది. దీంతో వివిధ రకాల దరఖాస్తులు ఓక్కో మండలంలో దాదాపు 200కుపైగా పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:18/08/22

DAY - SINGAM SERIES Dr No:148
1st Prize Rs.100000/- 487562
2nd Prize Rs.7000/- 69876
3rd Prize Rs.3500/-
00508 15136 45426 45601 51114
60981 74275 74565 94367 99968
4th Prize Rs.200/-
1086 4011 4162 4539 5613 5804 8869
8941 9502 9823
5th Prize Rs.100/-
2635 5216 5228 5821 5947 5968 7413
8384 8702 9689
6th Prize Rs.50/-
0069 1470 3152 4768 5793 7254 8920
0164 1567 3156 4771 5801 7563 9029
0180 1690 3230 4829 6320 7632 9048
0629 1702 3353 4890 6355 7779 9225
0664 2061 3368 5059 6389 7780 9336
0672 2150 3637 5067 6411 7781 9480
0731 2228 3681 5153 6812 7924 9567
0738 2279 3751 5237 6834 8086 9746
0744 2559 3853 5309 6914 8183 9806
0767 2628 3867 5392 6946 8329 9884
0921 2663 3869 5403 6967 8402
1028 2694 4070 5533 7081 8451
1066 2823 4282 5730 7153 8519
1210 2990 4420 5776 7172 8539
1467 3097 4646 5788 7238 8713

DAY - KUIL SERIES Dr No:148
1st Prize Rs.100000/- 527380
2nd Prize Rs.7000/- 89119
3rd Prize Rs.3500/-
05995 08989 17026 50052 71721
75136 77258 94820 96422 96730
4th Prize Rs.200/-
0361 1085 1657 3622 3695 4672 4888
5071 5685 9247
5th Prize Rs.100/-
2008 2423 2768 4719 5165 5203 6885
7331 7897 8417
6th Prize Rs.50/-
0101 1916 3715 5602 6812 7527 8972
0131 1918 3921 5706 6821 7927 8997
0182 1936 4101 5811 6825 8028 9106
0406 1981 4177 5820 6826 8159 9293
0425 2046 4183 5874 7016 8190 9520
0932 2148 4279 6102 7062 8324 9635
0966 2463 4326 6124 7075 8441 9698
1022 2478 4543 6153 7077 8523 9704
1125 2580 4824 6370 7109 8592 9771
1250 2637 4931 6379 7176 8666 9834
1441 2817 4958 6516 7211 8752
1678 3123 5051 6654 7345 8852
1737 3174 5351 6679 7401 8856
1754 3443 5556 6699 7405 8865
1889 3687 5563 6757 7479 8899

ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:18/08/22

DAY - ROSA SERIES Dr No:148
1st Prize Rs.100000/- 975743
2nd Prize Rs.7000/- 21317
3rd Prize Rs.3500/-
13716 28044 32548 33739 35127
44992 52648 56717 59960 92205
4th Prize Rs.200/-
0151 0524 2339 2524 3677 5228 5313
6118 6934 7067
5th Prize Rs.100/-
0684 0808 4261 4390 5618 7698 8217
8891 9241 9729
6th Prize Rs.50/-
0023 1434 3241 4023 5686 7315 8815
0149 1584 3259 4093 5749 7392 9038
0339 1848 3304 4148 5883 7437 9074
0372 1983 3419 4320 5924 7629 9186
0414 2038 3480 4385 5943 7801 9207
0494 2252 3584 4533 5995 7935 9270
0598 2541 3617 4787 6348 8019 9344
0656 2557 3710 5089 6447 8257 9348
0846 2649 3715 5302 6657 8289 9508
0935 2915 3771 5318 6757 8292 9524
1116 2960 3775 5320 6844 8419
1178 3016 3834 5364 6968 8452
1335 3022 3890 5397 7129 8671
1356 3079 3976 5429 7176 8714
1411 3117 3986 5512 7292 8758

DAY - DEER SERIES Dr No:148
1st Prize Rs.100000/- 128497
2nd Prize Rs.7000/- 62992
3rd Prize Rs.3500/-
02275 11735 21676 55165 57687
59083 63559 72797 83855 89974
4th Prize Rs.200/-
0156 1519 2190 2247 3342 6470 8582
9016 9181 9761
5th Prize Rs.100/-
0154 1810 1929 2631 4283 5005 5906
6010 9334 9792
6th Prize Rs.50/-
0013 1615 3127 4555 6423 7416 8824
0018 1655 3213 4615 6655 7608 8957
0211 1713 3461 4651 6886 7633 8973
0244 1763 3775 4668 6910 7688 8986
0246 1918 3976 4779 6943 7778 9206
0263 2010 4021 4930 6955 7826 9634
0334 2115 4023 5131 7021 7882 9669
0410 2194 4131 5272 7090 8038 9706
0741 2230 4153 5511 7097 8282 9790
0943 2306 4185 5